# గులాబీ జెండాకు జై

- కాంగ్రెస్ అభ్యర్థి పాలనపై ఓటర్ల అసహనం
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరానికి పెరిగిన క్రేజ్
- అభివృద్ధి, సంక్షేమంలో కొల్లాపూర్ పరుగులు



కొల్లాపూర్ పట్టణ వ్యూ

కొల్లాపూర్, నవంబర్ 2: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో సబ్బండవర్గాలకు అందిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతిగడపకూ తలుపుతట్టాయి. దీంతో ప్రజలంతా గులాబీ పార్టీకి అండగా నిలుస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల హృదయాలను చూరగొన్నాయి. దీంతో నియోజకవర్గం ప్రజలు మరోసారి కొల్లాపూర్ కోటపై గులాబీ జెండాను ఎగురేసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తన హయాంలో రెండేళ్లు కరోనాతో కాలం గడువగా, మిగిలిన మూడేండ్లలో చేసిన శాశ్వత అభివృద్ధి పనులు పరుగులు పెట్టించడంతో ప్రజల కళ్లకుకట్టినట్లు కనిపిస్తుండడంతో ప్రజలు గులాబీ జెండాకు జైకొడుతున్నారు. దీంతో రెండోసారి ఎమ్మెల్యేగా బరిలో నిలవబోతున్న బీరానికి క్రేజ్ రోజు రోజుకి పెరుగుతూ పోతున్నది. తనకు తిరుగేలేదని విర్రవీగి, ఐదు సార్లు వరుసగా శాసనసభ్యుడిగా, మంత్రిగా ఎన్నో పదవులను అలంకరించి ఏకచక్రాధిపతిగా కొల్లాపూర్ నియోజకవర్గాన్ని ఏలిన రాజకీయ ఉద్దండుడు, మాజీమంత్రి (ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి) జూపల్లికృష్ణారావును 2018ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఓడించారు. ఇది ఊహకు అందని విధంగా గత ఎన్నికల్లో మట్టికరిపించిన కొల్లాపూర్ నియోజకవర్గం ఓటర్లు ఎంతో రాజకీయ చైతన్యమున్న ఓటర్లు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అనేక మంత్రి పదవులను చేసినా జూపల్లి నియోజకవర్గంలో ప్రజలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరుగలేదన్నది ప్రజలవాదన. 60ఏండ్లలో జరగని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో ఆచరణలో అమలు చేసి చూపింది. పక్కనే కృష్ణా నది పారుతున్న గత పాలకుల కారణంగా నదీజలాలను వినియోగించుకోలేక నాడు పొలాలన్నీ బీళ్లుగా మారి రైతులు, కూలీలు సైతం ఉపాధి కోసం పొట్టచేత పట్టుకొని వలస వెళ్లి సంవత్సరాల కొద్ది అక్కడే ఆరిగోసపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కృష్ణానది జలాలను రైతుల పొలాలకు మళ్లించేందు కోసం ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను సీఎం కేసీఆర్ వినియోగంలోకి తీసుకురావడంతో ఉమ్మడి పాలమూరు జిల్లానే కాకుండా,ల్లాపూర్ నియోజకవర్గం రైతాంగం ఆర్థిక భరోసాతో ప్రగతివైపు ముందుకు సాగుతున్నారు.

### నియోజకవర్గం నైసర్గిక పరిస్థితి

కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రం నూతనంగా ఏర్పడినా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి 48 కిలోమీటర్ల దూరంలో ఉంది. నియోజకవర్గానికి దక్షిణాన కృష్ణానది, ఉత్తరాన నాగర్‌కర్నూల్ నియోజకవర్గం, తూర్పున నల్లమల కొండలు, కృష్ణానది, పడమర వనపర్తి నియోజకవర్గం ఉన్నాయి. నియోజకవర్గంలో ఏడు మండలాలున్నాయి. అక్షరాస్యతలో ఉమ్మడి కొల్లాపూర్(పెంట్లవెల్లి)మండలంలో 45.29శాతం, పెద్దకొత్తపల్లి మండలంలో 42.94శాతం, కోడేరు మండలంలో 40.64శాతం, ఉమ్మడి వీపనగండ్ల (చిన్నంబావి) మండలంలో 45.09శాతం, పాన్‌గల్ మండలంలో 44.09శాతం ఉంది. 1870లో ఎనిమిది తాలూకాలతో ఏర్పడిన నాగర్‌ర్నూల్ జిల్లాలో కొల్లాపూర్ నియోజకవర్గం విలీనమై ఉండేది. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని 2018 వరకు 16సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆరుగురు అభ్యర్థులు ఒక్కొక్కసారిగా ఎన్నిక కాగా, రంగదాస్ రెండుసార్లు, కొత్త వెంకటేశ్వర్‌రావు మూడుసార్లు, జూపల్లికృష్ణారావు ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,29,399 ఉండగా ఇందులో పురుషులు 1,16,975 ఓటర్లు, మహిళలు 1,12,420, నలుగురు ఇతర ఓటర్లున్నారు. పోలింగ్ కేంద్రాలు 269 ఉన్నాయి.

### కొల్లాపూర్‌లో బీరం హయాంలో ప్రగతి

- ☛ కొల్లాపూర్ రెవిన్యూ డివిజన్ కేంద్రం,
- ☛ కొల్లాపూర్(రామాపురం)లో ఎంసీహెచ్ కేంద్రం,
- ☛కొల్లాపూర్‌లో ఆర్అండ్‌బీ సబ్ డివిజన్ కేంద్రం ఏర్పాటు
- ☛ కొల్లాపూర్‌లో హర్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు
- ☛ పెద్దకొత్తపల్లిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు
- ☛ ఎంసీహెచ్‌లో డయాలసిస్ కేంద్రం
- ☛ పాన్‌గల్ మండల కేంద్రంలో ఏడీఏ కార్యాలయం ఏర్పాటు
- ☛ గోప్లాపూర్‌కు నవోదయ కేంద్రీయ పాఠశాల మంజూరు
- ☛ కొల్లాపూర్‌కు పాటిటెక్నిక్ కాలేజీ మంజూరు.
- ☛ 52వేల 500 కోట్లతో పీఆర్ఎల్ఐ ప్రాజెక్టు ద్వారా రైతాంగానికి సాగునీటిని సీఎం చేత జాతికి అంకితం
- ☛రూ.8కోట్లతో నాయినోనిపల్లి మైసమ్మ ఆలయం అభివృద్ధి
- ☛ కొల్లాపూర్‌కు ఫ్రూట్స్ మార్కెటింగ్ యార్డు మంజూరు
- ☛ రూ.15కోట్లతో సింగవట్నం ఆలయం ఆధునీకరణ
- ☛ రూ.145కోట్లతో సింగవట్నం-నుంచి గోపల్‌దిన్నె రిజర్వాయర్‌కు గ్రావిటీ కెనాల్ ద్వారా సాగునీటి పనులు
- ☛ రూ,1.42కోట్లతో ఎన్మన్‌బెట్ల వీరనాయినేని చెరువుకు సాగునీటి పనులు
- ☛ రూ.9.45కోట్లతో ఎంగంపల్లి-పెంట్లవెల్లి హైలెవల్ వంతెన
- ☛ రూ.4కోట్లతో చౌటచెరువు మినీట్యాంక్ బండ్
- ☛ చుక్కాయపల్లి ఊరచెరువు రూ.కోటితో మినీ ట్యాంక్
- ☛ నార్లాపూర్-చిన్నవాగు పై రూ.3కోట్లతో వంతెన
- ☛నార్లాపూర్ ఎర్రగట్టు వాగుపై రూ.9.45కోట్లతో వంతెన
- ☛ ఉడుములవాగుపై రూ.3కోట్లతో వంతెన
- ☛ రూ.886కోట్లతో కల్వకుర్తి-కొల్లాపూర్-నంద్యాల 167కే జాతీయ రహదారు పనులు
- ☛ రూ.35కోట్లతో కొల్లాపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు
- ☛ రూ.122 కోట్లతో నియోజకవర్గంలో వివిధ రహదారులకు రిన్యూవల్ కోసం నిధులు మంజూరు
- ☛ రూ.9కోట్లతో బావాయిపల్లి వాగుపై హైలెవల్ వంతెన మంజూరు
- ☛ ప్రతి గ్రామంలో క్రీడాప్రాంగణాలు, కొత్త గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణం
- ☛ కోడేరు, వీపనగండ్ల మండలాలకు ప్రత్యేక అంబులెన్స్ వాహనాలు ఏర్పాటు. చేసిన ప్రగతి పనులు బోలెడన్నీ ఉన్నాయి.

| కొల్లాపూర్ | ఎమ్మెల్యేలు | | వచ్చిన ఓట్లు | సమీప ప్రత్యర్థులు | | | మెజార్టీ |
|---|---|---|---|---|---|---|---|
| 1) 1952లో | అనంత రామచంద్రారెడ్డి | (పీడీఎఫ్) | 8,940 | శాంతాబాయి- | (కాంగ్రెస్) | 7,344 | 1596 |
| 2) 1957లో | మందుగుల నర్సింగరావు | (కాంగ్రెస్) | 19,366 | కటికనేని గోపాల్‌రావు | (పీడీఎఫ్) | 10,021 | 9,345 |
| 3)1962లో | కె.రంగదాస్ | (కాంగ్రెస్) | 21,197 | కటికనేని గోపాల్‌రావు | (పీడీఎఫ్) | 19,855 | 1,342 |
| 4)1967లో | బెక్కెం నర్సింహారెడ్డి | (ఇండి) | 25,321 | కె.రంగదాస్ | (కాంగ్రెస్) | 23,749 | 1,572 |
| 5) 1972లో | కే.రంగదాస్ | (ఇండి) | 27,434 | కొత్త వెంకటేశ్వర్‌రావు | (కాంగ్రెస్) | 23,876 | 3,588 |
| 6)1978లో | కొత్త వెంకటేశ్వర్‌రావు | (కాంగ్రెస్) | 36,325 | కే.రంగదాస్ | (జనతా) | 21,662 | 14,663 |
| 7) 1983లో | కొత్త వెంకటేశ్వర్‌రావు | (కాంగ్రెస్) | 39,241 | వీపనగండ్ల కృష్ణారెడ్డి | (టీడీపీ) | 26,533 | 12,708 |
| 8)1985లో | కొత్త వెంకటేశ్వర్‌రావు | (కాంగ్రెస్) | 41,222 | సురవరం సుధాకర్‌రెడ్డి | (సీపీఐ) | 38,723 | 2,499 |
| 9) 1989లో | కొత్త రామచందర్‌రావు | (కాంగ్రెస్) | 47,950 | సురవరం సుధాకర్‌రెడ్డి | (సీపీఐ ) | 38,723 | 9,159 |
| 10)1994లో | కే.మధుసూదన్‌రావు | (టీడీపీ) | 55,777 | కొత్తరామచందర్‌రావు | (కాంగ్రెస్) | 22,003 | 33,774 |
| 11)1999లో | జూపల్లికృష్ణారావు | (కాంగ్రెస్) | 54,677 | కే.మధుసూదన్‌రావు | (టీడీపీ) | 49,372 | 5.035 |
| 12) 2004లో | జూపల్లికృష్ణారావు | (ఇండి) | 49,360 | కే.మధుసూదన్‌రావు | (టీడీపీ) | 46,372 | 3.040 |
| 13) 2009లో | జూపల్లికృష్ణారావు | (కాంగ్రెస్) | 58,046 | చింతలపల్లి జదీశ్వర్‌రావు | (టీడీపీ) | 56,538 | 1,508 |
| 14) 2012లో | జూపల్లికృష్ణారావు | (టీఆర్ఎస్) | 58,107 | మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి | (కాంగ్రెస్) | 43,083 | 15,024 |
| 15)2014లో | జూపల్లికృష్ణారావు | (టీఆర్ఎస్ ) | 72,741 | బీరం హర్షవర్ధన్‌రెడ్డి | (కాంగ్రెస్ ) | 62,243 | 10,498 |
| 16) 2018లో | బీరం హర్షవర్ధన్‌రెడ్డి | (కాంగ్రెస్) | 80,617 | జూపల్లికృష్ణారావు | (గులాబీ పార్టీ) | 68,071 | 12,546 |

# సీఐపై కత్తితో దాడి చేసిన కానిస్టేబుల్

- బైపాస్ రోడ్డులో సీఐ కారులో హత్యయత్నాం
- మహిళా కానిస్టేబుల్‌తో వివాహేతర సంభదమే కారణామా?
- ఉలిక్కిపడ్డ పోలీసు శాఖ



సీసీఎస్ సీఐ ఇఫ్తికార్ అహ్మద్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, నవంబర్ 2: మహబూబ్‌నగర్ జిల్లా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సీఐ ఇఫ్తీకార్ అహ్మద్‌పై ఆత్యంత దారుణంగా హత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధిచిన వివరాలు ఇలా.. జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ ఈ దారుణానికి ఒడిగట్టినట్ల సమాచారం. సీఐగా పనిచేస్తున్న అదే డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్, భార్యకూడా కానిస్టేబుల్ కావడంతో ఆమెపై సీఐ కన్నుపడింది. కొంతకాలంగా సీఐ, మహిళా కానిస్టేబుల్ మధ్య వివాహేతర సం బంధం కొనసాగిందని తెలుస్తోంది. విషయం కానిస్టేబుల్ భర్తకు తెలియడంతో సీఐ, కానిస్టేబుల్ మధ్య మాటామట పెరిగి వాగ్వాదం చోటుచేసుకున్నది. దీంతో తన భార్యతో వివాహేతర సంబధం పెట్టుకున్నట్లు అనుమానం వ్యక్తం చేసున్న నేపథ్యంలో బుధవారం అర్థరాత్రి తన భార్య వద్దకు వెళ్తున్నట్లు కానిస్టేబుల్ వోక్స్ వాగనార్ కారులో వచ్చినట్లు పక్కా సమాచారం రావడంతో గమనించిన కానిస్టేబుల్ సీఐ దగ్గరికెళ్లి మాట్లాడుతున్న క్రమంలో మాటమాట పెరగడంతో తనతో తెచ్చుకున్న కత్తితో దాడిచేసి సీఐ మర్మాంగాలను కోసి, తలపై దాడిచేసి కారులో బైపాస్ రోడ్డులో సీఐ తెచ్చుకున్న కారులో పడేసి కానిస్టేబుల్ పరారయ్యారు. అటుగా గురువారం ఉదయం వెళ్తున్న స్థానికులు గాయాలతో కారులో ఉండడంతో చూ సి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై ఘటనా స్థలానికి వెళ్లి గాయాలతో ఉన్న సీఐని గుర్తించి పట్టణంలోని ఎస్వీఎస్ దవాఖానకు తరలించారు. డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్, ఎస్పీ హర్షవర్ధన్ దవాఖానకు వెళ్లి సమాచారం సేకరించి మెరుగైన వైద్యసేవలు అందిచాలన్నారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ఈ ఘటనలో నిందితుడితో పాటు మరికొందరు ఉన్నట్లు సమాచారం. చాలా రోజుల నుంచి ఈ వివాహేతర సంబంధం నడుస్తున్న నేపథ్యంలో కానిస్టేబుల్ జగదీష్ దాడిచేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది ఒక్కసారి ఉలిక్కిపడ్డారు.

# సమ్మేళనం సక్సెస్



నాగర్‌కర్నూల్, నవంబర్ 2(నమస్తే తెలంగాణ) : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవా రం నిర్వహించిన మర్రన్న ఆత్మీయ యువ సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గం నుంచి దాదాపు పదివేల మంది యువకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంచి ఆధరణ లభించింది. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తాడూరు, బిజినేపల్లి, తెలకపల్లి, తిమ్మాజిపేట, నాగర్‌కర్నూల్ మండలాల్లోని యువకులు బైక్ ర్యాలీలతో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతుండగా.. యువకులంతా ఫోన్ లైట్లు ఆన్ చేసి అభివృద్ధికి చిహ్నంగా చూయించారు. యువకులంతా కేరింతలు, చప్పట్లు కొడుతూ బీఆర్ఎస్‌కు జై కొడుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి మంచి ఆధరణ లభిస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధే మళ్లీ గెలిపిస్తాయన్నారు. నియోజవర్గంలో కారు జెట్ స్పీడ్‌తో దూసుకుపోతుందని, కాంగ్రెస్ పార్టీ కనుమరుగై పోతుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదిస్తే నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తానని తెలియజేశారు.



సెల్‌ఫోన్ లైట్లు ఆన్ చేసుకొని అబివృద్ధికి చిహ్నంగా చూపుతున్న యువకులు